నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

మంగళవారం 19 డిసెంబర్ 2023
TUESDAY, DECEMBER 19, 2023

RAJANNA SIRCILLA

పేజీలు : 8
PAGES


## మంత్రి పొన్నం బాధ్యతల స్వీకరణ



కార్పొరేషన్, డిసెంబర్ 18 : రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రిగా పొన్నం ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన టీఎస్‌ఆర్టీసీ, రవాణా శాఖకు సంబంధించిన మూడు ఫైళ్లపై సంతకాలు చేశారు. 2023–24ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికానికి సంబంధించి బస్‌పాస్‌లకు రాయితీల ఖర్చు కోసం ₹212.50 కోట్లు విడుదల చేస్తూ ఒక ఫైలుపై, 2023–24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి సంబంధించి ₹162.50 కోట్లు విడుదల చేస్తూ మరో ఫైలుపై, ట్రాన్స్‌పోర్ట్ హెడ్ కానిస్టేబుల్ పాండుబాబుకు సంబంధించి ₹లక్ష మెడిక్లెయిమ్‌ను ఆయన భార్య రాజ్యలక్ష్మికి మంజూరు చేస్తూ మూడో ఫైలుపై సంతకం చేశారు.





ఒక్కసారిగా పెరిగిన రేట్లు

# సన్న బియ్యం ధరలకు రెక్కలు

- మార్కెట్‌లో క్వింటాలుకు ₹వెయ్యిపైనే పెంపు
- డిమాండ్‌కు తగినట్లు ఉత్పత్తి లేక కొరత
- పండిన కాస్త ధాన్యం ఇతర రాష్ట్రాలకు ఎగుమతి
- పొరుగు జిల్లాల నుంచి మన జిల్లాకు బియ్యం దిగుమతి
- మధ్య తరగతి ప్రజలపై పెను భారం
- అమ్మకాలు తగ్గాయంటున్న వ్యాపారులు

..మధ్యపేజీలో

సన్న బియ్యం ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. వారం పది రోజులుగా స్థిరత్వం లేకుండా పెరుగుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో క్వింటాలుకు ₹వెయ్యిపైనే పెరిగి మునుపెన్నడూ లేని విధంగా సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. సన్న బియ్యం డిమాండ్‌కు తగినట్లు ధాన్యం ఉత్పత్తి లేకపోవడం, ఉమ్మడి జిల్లాలో పండిన కొద్ది పాటి సన్నరకం వడ్లను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్లడంతో స్థానికంగా బియ్యానికి కొరత ఏర్పడినట్లు తెలుస్తున్నది. దీంతో మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతున్నది. ధరలు విపరీతంగా పెరగడంతో అమ్మకాలు పడిపోయినట్లు వ్యాపారులు చెబుతుండగా, ఇదే అదునుగా కొందరు మిల్లర్లు, ట్రేడర్లు మాయాజాలం ప్రదర్శిస్తున్నారనే విమర్శలున్నాయి. ఉన్న సన్న బియ్యాన్ని బ్లాక్ చేస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

**- కరీంనగర్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ)**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీధర్‌బాబును సన్మానిస్తున్న అధికారులు

# అన్ని ప్రాంతాలకూ బస్సులు నడిపించాలి

- పాఠశాలల వేళలకు అనుకూలంగా వేయాలి
- ప్రయాణీకులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి
- అవసరమైన రూట్లలో అదనంగా ట్రిప్పులు పెంచాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- ఆర్టీసీ అధికారులతో సమీక్ష
- క్రిస్మస్ వేడుకలకూ హాజరు

.. 8లో

# ఆటోడ్రైవర్ల కన్నెర్ర

..మధ్యపేజీలో

- ఉమ్మడి జిల్లాలో ఆందోళన బాట
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం
- ఫ్రీ బస్సు పథకంతో ఉపాధి దెబ్బతిన్నదని ఆవేదన
- ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి : జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

ఆటో డ్రైవర్లు కన్నెర్ర జేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఉచిత బస్సు ప్రయాణ పథకంతో తమ బతుకులు రోడ్డునపడ్డాయంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల నిరసనలు తెలిపారు. జగిత్యాల సిరిసిల్లలో వందలాది ఆటోలతో ర్యాలీ తీశారు. తమకు ఉపాధి కల్పించి ఆదుకోవాలంటూ డిమాండ్ చేశారు.

**- జగిత్యాల అర్బన్/ చొప్పదండి, డిసెంబర్ 18**




జగిత్యాల పట్టణంలో ర్యాలీగా వస్తున్న ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు



కోరుట్ల: బీసీ కాలనీలో మహిళ సమస్యను వింటున్న డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

# గుడ్ మార్నింగ్.. కోరుట్ల

- వినూత్న కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల శ్రీకారం
- పట్టణంలోని అయ్యప్ప గుట్టలో పర్యటన
- సమస్యలు తెలుసుకుంటూ.. పరిష్కారానికి ఆదేశాలు

.. 8లో